Office : 24754266, 24754566,
23466171, 23466172, 23466173
Fax : 040-24752966
G.S. 9866171277
e-mail : sbisuhc.gs@gmail.com
Website : www.sbisuhc.co.in

SBISUHC

# State Bank of India Staff Union Hyderabad Circle

H.Q. HYDERABAD

Regd. No. 1990

(AFFILIATED TO ALL INDIA STATE BANK OF INDIA STAFF FEDERATION)

Post Box No. 528, SBI Buildings, Bank Street, Koti, HYDERABAD - 500 095.

**CIRCULAR LETTER NO.25**
**TO ALL UNITS / MEMBERS**

**Date :: 01.01.2021**

Dear Comrade,

## నూతన సంవత్సరానికి స్వాగతం - 2021

2020 సంవత్సరం, ఇది అంతర్జాతీయంగా, జాతీయంగా మానవాళి పై చెరగని ముద్ర వేయడమే కాకుండా, మన బ్యాంకింగ్ వ్యవస్థ పై కూడా తన ప్రభావాన్ని తీవ్రంగా చూపించి నిష్క్రమించింది. ఈ దశాబ్దపు తొలి సంవత్సరం గా 2020 ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంది. అంత ప్రత్యేకం అనుకున్న ఈ సంవత్సరం ప్రతి రోజూ మనకి ఒక పరీక్షగా గడిచింది.

2020 సంవత్సరం కోవిడ్ 19 సంవత్సరం గా చరిత్రలో నిలిచి పోయింది. ఇంతకు ముందెన్నడూ మానవాళికి పరిచయం లేని, ఘోరమైన, ప్రపంచం యావత్తూ భయోత్పాతాన్ని, విపత్తును కలిగించిన వైరస్ ప్రబలింది. ఈ వైరస్ మూలంగా మానవాళి ఆరోగ్యం తదనుగుణంగా మనుగడే ప్రశ్నార్థకం అయిపోయింది. ఒకళ్ళని ఒకళ్ళు కలుసుకునే పరిస్తితి కనుమరుగైపోయింది. దేశ, విదేశీ ఆర్థిక వ్యవస్థలు కుప్ప కూలి పోయాయి.. ఈ ఉత్పాతంలో ఉద్భవించిన కొత్త అనుభవాలేంటంటే, దిగ్బంధం, ఒంటరిగా ఉండడం, నియంత్రణలు, సామాజిక దూరం ఇలా ఎన్నో ఎన్నెన్నో... అలాగే మనకి కొత్తగా అలవాటు అయినవి మాస్కులు, సానిటైజర్లు ఇలా ఎన్నో మన జీవితంలో ఒక భాగం అయిపోయాయి. ఈ వైరస్ ప్రభావంతో మనందరికీ శుభ్రత ప్రాముఖ్యం ఎంతో అర్థం అయింది, అది పాటించడం మన జీవితంలో నిత్య కృత్యం అయిపోయింది.

కోవిడ్ 19 ఉత్పాతం ప్రబలుతున్న సమయంలో ఈ దేశం మొత్తం నిర్బంధంలో ఉండగా బ్యాంకింగ్ వ్యవస్థ తన చైతన్యాన్ని, సంయమనాన్ని కోల్పోకుండా, భయానికి లొంగిపోకుండా, తన ప్రస్థానాన్ని కొనసాగించి తన శాఖలని తెరిచి ప్రజలకి అత్యవసర ఆర్థిక సేవలని అందిస్తూ తన సామాజిక బాధ్యతని చాటుకుంది. ఈ పరంపరలో మన ప్రియతమ కామ్రేడ్స్ ఎంతోమంది ఈ భయానక వైరస్ కి గురై అనారోగ్యం పాలు కావడం, వారిలో కొంతమంది అసువులు బాయడం కూడా జరిగింది. ఐనా కూడా , ఈ విపత్కర పరిస్థితుల్లో మొక్కవోని ధైర్యం తో వెరవకుండా మన కామ్రేడ్స్ ప్రజల ఆర్థిక అవసరాల్ని తీర్చడానికి నిరంతరాయంగా పని చేసి అందరికీ ఆదర్శంగా కరోనా యోధులై నిలిచారు. స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైద్రాబాద్ సర్కిల్ అవిశ్రాంతగా, నిబద్ధతతో, దీక్షతో, ధైర్యంగా పనిచేసి ఎన్నో ప్రభత్వ పధకాల్ని ప్రజలకి సకాలంలో అందించి వారికి చేరువైన మన కామ్రేడ్స్ కి వందనాలు సమర్పిస్తోంది

లాక్ డౌన్ సమయంలో, మన సభ్యులు చాలా మంది వేర్వేరు ప్రదేశాలలో చిక్కుకున్నారు మరియు రవాణా సౌకర్యాలు అందుబాటులో లేనందున సమయానికి వారి విధినిర్వహణ ప్రదేశాలకు చేరుకోలేకపోయారు. చురుకైన చర్యగా, మన యూనియన్ సర్కిల్ మేనేజ్మెంట్‌తో ఈ సమస్యను చేపట్టి సమయం మెరుగుపడే వరకు మన సభ్యులు తమ సమీప శాఖలో విధులు నిర్వహించేలా చూసుకున్నారు. COVID మహమ్మారి సమయంలో మన యూనియన్ ఆఫీస్ బేరర్స్ వివిధ శాఖలను సందర్శించి ఎప్పటికప్పుడు విధి నిర్వహణలో వారి ఇబ్బందులకు పరిష్కారాలను సూచించడం మన సభ్యులలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించింది. సభ్యుల యొక్క సమస్యలను పరిష్కరించడంలో మన యూనియన్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని మరొక్కసారి నిరూపించింది.

కార్పొరేట్ సెంటర్ మేనేజ్మెంట్‌తో నిరంతరం సంప్రదిస్తూ మన AISBISF ఈ ఘోరమైన వైరస్ నివారణ చర్యల్లో భాగంగా సభ్యులకు ఎన్నో సౌకర్యాలను అందేలా చూసింది. కోవిడ్ పాజిటివ్ అని తేలిన ఉద్యోగులకు వైద్య సహాయంగా రూ. 20,000 /-, COVID-19 కారణంగా మరణించినప్పుడు బ్యాంకు ఉద్యోగులకు రూ.20.00 లక్షలు, గర్భిణీ ఉద్యోగులకు మినహాయింపు, ఆరోగ్య పరంగా ఎక్కువ ఇబ్బందులతో ప్రమాదం పొంచిఉన్న ఉద్యోగులు, వికలాంగులు, అంధ/దృష్టి లోపం ఉన్న ఉద్యోగులకు విధులనుంచి మినహాయింపు వంటి కార్యక్రమాలు బ్యాంక్ చేపట్టడం అనేది మన సమాఖ్య యొక్క నిరంతర కృషి ఫలితమే.

... 2 ...

2020 సంవత్సరంలో మన బ్యాంక్‌లో మరో ముఖ్యమైన అభివృద్ధి ఏమిటంటే, గ్రామీణ మరియు పాక్షిక పట్టణ ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించే విభాగం, ఎఫ్ఐ అండ్ ఎంఎం (ఫైనాన్షియల్ ఇంక్లూజన్ & మైక్రో మార్కెట్) 01.06.2020 న బ్యాంక్ చే ప్రారంభించబడింది. గ్రామీణ, పాక్షిక పట్టణ ప్రాంతాల్లోని బ్యాంక్ యొక్క విస్తారమైన శాఖల మరియు కస్టమర్ సర్వీస్ పాయింట్ల ద్వారా ప్రాథమిక బ్యాంకింగ్ సేవలను ఉపలబ్ధం చేయడం ఈ విభాగం చేయగా, ఇది మరోవైపు చాలా పరిపాలనా మార్పులకు దారితీసింది. నిజామాబాద్ AO మరియు హైదరాబాద్ సర్కిల్‌లోని అనేక శాఖలు/కార్యాలయాల పునః రూపకల్పన. సంస్థాగతంగా కూడా, పరిపాలనా విభాగంలో వచ్చిన మార్పుల కారణంగా, మన సభ్యులు అత్యవసర ప్రాతిపదికన కోరే బదిలీలకు, రుణాల మంజూరుకు, వైద్య బిల్లులు మొదలైన వాటి మంజూరుకు సంబంధించి జరిగిన ఆలస్యం కారణంగా చాలా ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. ఈ క్లిష్ట పరిస్థితులను అధిగమించి మన యూనియన్ ఆఫీస్-బేరర్లు సభ్యత్వానికి సేవ చేయడంలో నిజమైన కొత్త సవాళ్లను స్వీకరించినందుకు వారిని ఎంతగానో కొనియాడవచ్చును.

2020 సంవత్సరంలో COVID-19 బాధ మాత్రమే కాకుండా, 11-11-2020న UFBU మరియు IBA ల మధ్య సంతకం చేయబడిన మన XI బైపార్టైట్ సెటిల్మెంట్ పొందడంతో మనకు సంతోషకరమైన క్షణాలు అందాయి. ఈ వేతన సవరణ ఒప్పందం ఐబిఏతో ఇప్పటివరకు సంతకం చేయబడిన ఉత్తమ వేతన సవరణలలో ఒకటిగా పరిగణించబడుతుంది. మన యుఎఫ్‌బియు నాయకత్వ నిరంతర కృషి వలన ఆమోదించబడిన వేతన సవరణకు సంబంధించిన జీత బత్యాల బకాయిలు సంక్రాంతి పండుగ నాటికీ చెల్లించబడతాయని తెలియచేయటానికి మిక్కిలి సంతోషిస్తున్నాము.

XI BPS సంతకం చేసిన తరువాత, మన అత్యున్నత సంస్థ ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ 26.11.2020న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాజమాన్యంతో సంయుక్త మెమోరాండంపై సంతకం చేసింది, దీని ఫలితంగా స్పెషల్ పే వంటి అనేక రంగాలలో గణనీయమైన పెంపు జరిగింది. స్వల్పమైన అదనపు విధులు మరియు బాధ్యతలతో కూడిన SBI ఒప్పందం వలన మనపై కురిసిన ప్రయోజనాల జల్లును చాలా కాలం మనం గుర్తుంచుకోవడం ఖాయం.

కామ్రేడ్స్ - గౌరవనీయమైన వేతన ఒప్పందం సాధించడం మన పోరాటానికి ముగింపు కాదు. సర్కిల్ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రధాన సవాళ్లను ఎదుర్కోవటానికి మన ఐక్యతను బలోపేతం చేయడానికి మనము భవిష్యత్తులో చేయవలసినది ఇంకా చాలా ఉంది. మన పూర్వీకుల త్యాగాలు మరియు పోరాటాల ద్వారా పొందిన హక్కులను పరిరక్షించుకోవడంలో మన సమైఖ్యతను ఇంకా పటిష్టపరచాలి. మన ప్రియమైన సంస్థ - SBISUHC - అలాగే మన జాతీయ స్థాయి సంస్థల యొక్క పిలుపుతో మనం అవసరమైనపుడు నిర్భీతిగా నిలబడి చేసే పోరాటంలో మన సంస్థ యొక్క జెండాను ఎల్లప్పుడూ రెపరెపలాడుతూ ఉంచడానికి మన సభ్యత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నది నా ప్రఘాడ విశ్వాసం. బ్యాంకింగ్ పరిశ్రమలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్లప్పుడూ ప్రధాన స్థానంలో ఉండడంకోసం మరియు మన ప్రయోజనాల పరిరక్షణ కోసం మనం నిరంతరం శ్రమిద్దాం.

"పాత సంవత్సరం ముగిసింది......

క్రొంగొత్త ఆకాంక్షలతో క్రొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదాం "

నూతన సంవత్సర శుభాకాంక్షలతో,

మీ

(ఆర్. శ్రీరామ్)

ప్రధాన కార్యదర్శి

******

| | |
|---|---|
| STATE BANK OF INDIA STAFF UNION HYDERABAD CIRCLE | ZINDABAD! |
| ALL INDIA STATE BANK OF INDIA STAFF FEDERATION | ZINDABAD! |
| NATIONAL CONFEDERATION OF BANK EMPLOYEES | ZINDABAD! |
| OUR SOLIDARITY | ZINDABAD! |
| OUR UNITY | ZINDABAD! |